APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను

స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు

కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి,
వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో
పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు
మండల రిపోర్టర్స్ కావలెను.

స్ఫూర్తి పత్రిక Voice of Truth

గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.

ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.

ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక : 177 | పేజీలు : 04 వెల రూ. 2/- | గురువారం 20-08-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 177 | PAGES : 04 PRICE : 2 | THURSDAY 20 AUGUST 2026

## డీఎంకే నేతల అవినీతి వివరాలు నా దగ్గర ఉన్నాయి: సీఎం విజయ్

- ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు.
- గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు.
- డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు.



ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళనాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. మిగతా 2లో

## మన సమస్యలకు పరిష్కారం వాషింగ్టన్ నుంచి కాదు, ఢిల్లీ నుంచే వస్తుంది

- శ్రీనగర్‌లో ఒమర్ అబ్దుల్లాతో భేటీ కానున్న సెర్గియో గోర్
- జమ్ముకశ్మీర్ సమస్యలను కేంద్రమే పరిష్కరిస్తుందన్న ఒమర్ అబ్దుల్లా
- సెర్గియో చెప్పే విషయాలను వినడానికే ప్రాధాన్యతను ఇస్తానని వెల్లడి



భారత్‌లో అమెరికా రాయబారిగా వ్యవహరిస్తున్న సెర్గియో గోర్ శ్రీనగర్‌లో జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో భేటీ కానున్నారు. ఈ సమావేశానికి మిగతా 2లో

## సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కాదు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని నడుపుతున్నడు



- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడపడం లేదని, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని నడుపుతున్నాడని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జీవన్‌రెడ్డి విమర్శించారు.
- ఈ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని మండిపడ్డారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడపడం లేదని, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నడుపుతున్నాడని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జీవన్‌రెడ్డి విమర్శించారు. ఈ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన సోదరులు అనుముల తిరుపతిరెడ్డి, కొండల్ రెడ్డి, జగదీష్ రెడ్డి, కృష్ణారెడ్డి, భూపాల్ రెడ్డి డైరెక్టర్‌లు మిగతా 2లో

## బాంచన్ దొర.. ఇక వద్దు

### రాష్ట్రంలో 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు..

- ఛత్రపతి శివాజీలాగే పాపన్నగౌడ్.
- ప్రజా ప్రభుత్వంలో మంచి, చెడు.. ఏమున్నా మాట్లాడుకొని ముందుకు వెళదామని, ఈ ప్రభుత్వం అందరిదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.
- ప్రజా ప్రభుత్వం పోయి.. మళ్లీ దొరల గడీల ముందు 'బాంచన్ దొరా..' అనే పరిస్థితి రావద్దన్నారు.
- ఆనాడు డీఎస్, వైఎస్‌ల కాంబినేషన్‌లో వరుసగా రెండుసార్లు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్లే.. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌తో తన కాంబినేషన్‌లో 2029లోనూ రాష్ట్రంలో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.
- ఇందుకోసం గౌడన్నలందరూ సహకరించాలని కోరారు.మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 376వ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు.



ప్రజా ప్రభుత్వంలో మంచి, చెడు.. ఏమున్నా మాట్లాడుకొని ముందుకు వెళదామని, ఈ ప్రభుత్వం అందరిదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం పోయి.. మళ్లీ దొరల గడీల ముందు 'బాంచన్ దొరా..' అనే పరిస్థితి రావద్దన్నారు. ఆనాడు డీఎస్, వైఎస్‌ల కాంబినేషన్‌లో వరుసగా రెండుసార్లు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్లే.. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌తో తన కాంబినేషన్‌లో 2029లోనూ రాష్ట్రంలో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇందుకోసం గౌడన్నలందరూ సహకరించాలని కోరారు.మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 376వ జయంతి సందర్భం గా ట్యాంక్‌బండ్‌పై మిగతా 2లో

## కాంగ్రెస్, ఎంఐఎంలను దేశం నుంచి తరిమికొట్టాలి



- సోనియాగాంధీ ముందు 'వందేమాతరం' చరిత్ర తెలుసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు.
- దేశం మారితే సరిపోదు.. దేశం విలువలు, సంస్కృతి, చరిత్ర తెలుసి ఉండాలని సోనియాను ఉద్దేశించి కామెంట్ చేశారు.
- వారి పార్టీ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదని.. ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అంటూ బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

సోనియాగాంధీ ముందు 'వందే మాతరం' చరిత్ర తెలుసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజ మెత్తారు. కరీంనగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. దేశం మారితే సరిపోదు.. దేశం విలువలు, సంస్కృతి, చరిత్ర తెలుసి ఉండాలని సోనియాను ఉద్దేశించి కామెంట్ చేశారు. వారి పార్టీ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదని.. ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అంటూ బండి సంజయ్ ఎద్దేవా చేశారు. మిగతా 2లో

## కూటమి కుట్రలను ఎదుర్కొంటూ యుద్ధం చేయాలి

### ఎన్నికలకు సిద్ధం కావాలి: జగన్

- స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు సిద్ధం కావాలని.. గెలుపే లక్ష్యంగా పని చేయాలని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు.
- బుధవారం ఆయన.. రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నేతలతో సమావేశం నిర్వహించారు.
- నియోజకవర్గ ఇంఛార్జి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు సిద్ధం కావాలని.. గెలుపే లక్ష్యంగా పని చేయాలని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మిగతా 2లో

## వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో లైసెన్స్‌డ్ సర్వేయర్‌ల సమస్యలపై బీఆర్ఎస్ గళమెత్తుతుంది



- ప్రజా పాలన కాదు.. ప్రజా కంటక పాలన
- 22 ఏ వివాదం..రేవంత్‌కు సంబంధం లేకపోతే పొంగులేటిని భర్తరఫ్ చేయాలి
- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇద్దరు లైసెన్స్‌డ్ సర్వేయర్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇద్దరు లైసెన్స్‌డ్ సర్వేయర్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు హరీశ్ రావు ఆవేదన వ్యక్తంచేశారు. మిగతా 2లో

## 37 డిగ్రీ కాలేజీలకు కొత్త భవనాలు.. 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలు

### రాష్ట్రంలో 37 డిగ్రీ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తాం

- 175 నియోజకవర్గాల్లో మోడల్ గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రణాళిక
- ఆళ్లగడ్డ కాలేజీకి కొత్త భవనం, కడప లైబ్రరీ 9 నెలల్లో పూర్తి చేస్తామని హామీ
- అమరావతిలో ప్రపంచస్థాయి సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటుకు సన్నాహాలు
- విశాఖ, రాయలసీమల్లోనూ ఐ భారీ జోనల్ గ్రంథాలయాల నిర్మాణం
- 'విశాఖపట్నం' ఇక 'ఏఐ పట్నం'..

డేటా సెంటర్లపై అనుమానాలు వద్దు: మంత్రి లోకేశ్



రాష్ట్రంలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇందులో భాగంగా సొంత భవనాలు లేని 37 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తామని విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మిగతా 2లో

## క్షమాపణ కాదు... కనీసం ఒప్పుకున్నారా?



- నిషేధిత భూముల జాబితా విషయంలో జరిగిన తప్పును ఒప్పుకుని తాము సరిదిద్దుతున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కానీ బీఆర్ఎస్ నేతలు క్షమాపణలు చెప్పడం కాదు కదా... కనీసం చేసిన తప్పులను ఎప్పుడైనా అంగీకరించారా అని ప్రశ్నించారు.
- పదేళ్ల ధరణి తప్పిదాలను అంగీకరించే ధైర్యం ఆ పార్టీ నేత హరీశ్‌రావుకు ఉందా అని నిలదీశారు.

నిషేధిత భూముల జాబితా విషయంలో జరిగిన తప్పును ఒప్పుకుని తాము సరిదిద్దుతున్నామని మిగతా 2లో

## ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం నా రాజకీయ జీవితంలో చూడలేదు

### వైసీపీ హయాంలో.. గ్రూప్-1 పరీక్షల్లో భారీ అక్రమాలు

- వెలిగొండ నిర్వాసితులకు సీఎం చంద్రబాబు భరోసా..
- మరో రూ.200 కోట్ల పరిహారం విడుదల
- వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మరో రూ.200 కోట్ల పరిహారం
- బాధితులకు శాసనసభ ప్రాంగణంలో చెక్కు అందించిన సీఎం చంద్రబాబు
- ఇప్పటివరకు నిర్వాసిత కుటుంబాలకు మొత్తం రూ.518 కోట్లు చెల్లింపు
- త్యాగాలు చేసిన నిర్వాసితులకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి హామీ
- ఏడు పునరావాస కాలనీల్లో వేగంగా మౌలిక వసతుల కల్పన
- ప్రజాసమస్యలపై అసెంబ్లీ వేదికగా చర్చిస్తేనే విలువ ఉంటుందన్న చంద్రబాబు
- వైసీపీ నేతలు అసెంబ్లీకి రాకుండా తప్పించుకోవడం వింతగా ఉందని వ్యాఖ్య



శాసనసభ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయించిన వైసీపీ అధినేత జగన్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమరావతిలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడిన సీఎం... ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం తన సుదీర్ఘ రాజకీయ జీవితంలోనే ఎన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాసమస్యలపై అసెంబ్లీ వేదికగా చర్చిస్తేనే వాటికి సరైన గుర్తింపు, విలువ ఉంటాయని, మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్లపై చంద్రబాబు మరో ముందస్తు కుట్ర



- 34 శాతం రిజర్వేషన్లపై రేపు కోర్టుకు వెళ్లేది ఆయనే
- బీసీ రిజర్వేషన్లపై మరోసారి చంద్రబాబు దప్పు
- 2019లోనే జగన్ 34 రిజర్వేషన్ల జీవో ఇవ్వలేదా?
- దీనిపై కోర్టుకెళ్లింది చంద్రబాబు మనిషి కాదా?
- మరోసారి బీసీల్ని మభ్యపెట్టే ప్రయత్నాలు

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతున్నట్లు వెన్నుపోటు పార్టీ అధినేత చంద్రబాబు దప్పు కొట్టుకోవడం దారుణమని, గతంలో జగన్మోహన్ రెడ్డి గారి హయాంలోనే 34 శాతానికి రిజర్వేషన్లు పెంచితే, వాటిపై తన మనుషులతో పిటిషన్లు వేయించి అడ్డుకున్న ఘనత ఆయనదేనని వైఎస్సార్సీపీ నేత, మిగతా 2లో

## డీఎంకే నేతల అవినీతి వివరాలు నా దగ్గర ఉన్నాయి: సీఎం విజయ్

సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు. తనను బలవంతం చేసి.. ఆ ఫైల్స్ ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్ ఇచ్చారు.డీఎంకే ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై బుధవారం తమిళనాడు అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ సందర్భంగా అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి విజయ్ డీఎంకే పార్టీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రజలకు ఎప్పుడు.. ఏం చెప్పాలో నాకు తెలుసు. అందుకే ప్రజలు మాపై నమ్మకంతో ఈ స్థానంలో కూర్చోబెట్టారు. ఉప ఎన్నికల సమయంలో నేను మాట్లాడతాను. ప్రజలకు కొంత మంచి జరగనివ్వండి' అని అన్నారు.విద్యార్థులు.. నిరసనలు, ఆందోళనల్లో పాల్గొనకుండా నిషేధిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను తమిళనాడు ప్రభుత్వం ఉపసంహరించుకుంది. పాఠశాల, కళాశాల విద్యార్థులు నిరసనలు, ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనకుండా అడ్డుకునేందుకు చర్యలు తీసుకోవాలని విజయ్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ, ఉన్నత విద్యాశాఖ, పోలీసు శాఖ, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఆదేశాలు జారీ చేసిన 24 గంటల్లోనే వాటిని సవరించి ఉపసంహరించుకుంది.గత వారం ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ మాట్లాడుతూ.. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు చురుకుగా కార్యక్రమాల్లో పాల్గొన్న విషయాన్ని గుర్తుచేశారు. విద్యార్థుల అభిప్రాయాలు తప్పుగా ఉన్నప్పటికీ, తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ నిరసన తెలిపే హక్కు వారికి ఉందని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో కళాశాల విద్య జాయింట్ డైరెక్టర్ సింథియా సెల్వి పి.. ఆగస్టు 17న శాఖ జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు ఉత్తర్వులు పంపించారు.

## మన సమస్యలకు పరిష్కారం వాషింగ్టన్ నుంచి కాదు, ఢిల్లీ నుంచే వస్తుంది

కొన్ని గంటల ముందు మాట్లాడిన ఒమర్ అబ్దుల్లా, జమ్మూకశ్మీర్ సమస్యల పరిష్కారం ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వం నుంచే వస్తుందని, వాషింగ్టన్ నుంచి కాదని స్పష్టం చేశారు.జమ్మూకశ్మీర్ ఎదుర్కొంటున్న అంతర్గత సమస్యలన్నింటినీ యూఎస్ రాయబారి ముందు ఉంచబోనని ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు. "మా సమస్యలకు పరిష్కారం వాషింగ్టన్ నుంచి రాదు. మా సమస్యలను మన కేంద్ర ప్రభుత్వమే పరిష్కరించాలి" అని ఆయన తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో అమెరికా రాయబారి చెప్పే విషయాలను వినడానికే తాను ఎక్కువ ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.గతంలో జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణపై వైట్ హౌస్ ముందు నిరసన తెలుపుతానంటూ ఒమర్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విమర్శలు గుప్పించిన నేపథ్యంలో, ఆయన ఈ వ్యాఖ్యల ద్వారా దౌత్యపరమైన స్పష్టత ఇచ్చారు. గత 15 ఏళ్లలో ఒక అమెరికా రాయబారి జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రితో సమావేశం కావడం ఇది రెండోసారి మాత్రమే. ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్ర విభజన తర్వాత ఈ ప్రాంతంలో ప్రజాస్వామ్య ప్రక్రియ పునరుద్ధరణ జరిగిన నేపథ్యంలో ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది.శ్రీనగర్ పర్యటన అనంతరం సెర్గియో గోర్ లడఖ్‌లో కూడా పర్యటించనున్నారు. 2020 గాల్వాన్ వ్యాలీ వివాదం తర్వాత అమెరికా రాయబారి లడఖ్ ప్రాంతాన్ని సందర్శించడం ఇదే తొలిసారి.

## సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కాదు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని నడుపుతున్నడు

ఉన్నారని అన్నారు.ఈ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ హైదరాబాద్ నగరంతోపాటు, రంగారెడ్డి జిల్లాలోని భూములను ఆక్రమించుకుంటోందని జీవన్‌రెడ్డి ఆరోపించారు. వాళ్లు తలుచుకుంటే ఏ భూమినైనా తమ సొంతం చేసుకుంటున్నారని విమర్శించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. భూ ఆక్రమణలకు పాల్పడుతూ సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత ముఖ్యమంత్రికి లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.కాంగ్రెస్ అంటే 'రేవంత్ రెడ్డి లిమిటెడ్ కంపెనీ'గా మారిందని బీఆర్ఎస్ నేత జీవన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నేను కూడా జీవన్ రెడ్డిలా తిరగబడతాను'అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలపై జీవన్ రెడ్డి స్పందించారు.ఆ పార్టీలో ఒరిజినల్ కాంగ్రెస్ వాళ్లు మిగలకపోవచ్చు, చిన్నారెడ్డిది ధిక్కార స్వరం కాదు.. ఆవేదన అనుకోవాలి. కాంగ్రెస్‌లో డబ్బులిచ్చినవాళ్లకే టికెట్ అన్నట్టు మారింది. కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి లిమిటెడ్ కంపెనీలా మారింది'అని వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్, ఎంఐఎంలను దేశం నుంచి తరిమికొట్టాలి

ఇక రాష్ట్రంలో ఉన్న ఎంఐఎం పార్టీ అసలు దేశభక్తి లేదని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలను దేశం నుంచే తరిమికొట్టాలని కామెంట్ చేశారు. తమ పార్టీ అధినేత, అగ్ర నాయకులు వందేమాతర గీతాన్ని అవమానించడంపై రేవంత్ రెడ్డి సమాధానం చెప్పి.. దేశానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. తనను గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని, ఇప్పటికే 22 వేల కోట్ల నిధులతో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. నగరంలోని 21వ డివిజన్ శ్రీరాంనగర్‌కాలనీ రోడ్ నంబర్-5లో మున్సిపల్ సాధారణ నిధులు కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్‌ను అభివృద్ధి, ఉత్సాహం నిర్వహణలో తెలంగాణ రాష్ట్రాల్లోనే అగ్రభాగాన ఉంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా కార్పొరేటర్లతో కలిసికట్టుగా ఉంటూ కరీంనగర్‌ను అభివృద్ధి చేసుకోవాలని కేంద్రమంత్రి బండి సంజయ్ సూచించారు. అనంతరం 16వ డివిజన్ లక్ష్మీపూర్, మల్యాపూర్‌లో మంచినీటి పైపులైన్ పనులకు కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ ప్రారంభోత్సవం చేశారు.కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న గణేశ్ మండపాలకు ఉచితంగా కరెంటును అందిస్తున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. గణేశ్ మండపాలకు అయ్యే విద్యుత్ చార్జీలను నగరపాలక సంస్థ చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, కమిషనర్ ప్రఫుల్‌దేశాయ్, కార్పొరేటర్లు వరాల సర్వేంగం, కాంతాల జగన్‌రెడ్డి, బోయినపల్లి ప్రవీణ్‌రావు, పర్యతాల మల్లేశం, వంగల పవన్‌కుమార్, నాయకులు ఎన్నం ప్రకాశ్, గాజు శివారం, నాయకుడు బాస సత్యనారాయణరావు పాల్గొన్నారు.

## క్షమాపణ కాదు...కనీసం ఒప్పుకున్నారా?

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కానీ బీఆర్ఎస్ నేతలు క్షమాపణలు చెప్పడం కాదు కదా... కనీసం చేసిన తప్పులను ఎప్పుడైనా అంగీకరించారా అని ప్రశ్నించారు. పదేళ్ల ధరణి తప్పిదాలను అంగీకరించే ధైర్యం ఆ పార్టీ నేత హరీశ్‌రావుకు ఉందా అని నిలదీశారు. మంగళవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ హరీశ్‌రావు ఆరోపణలపై ఘాటుగా స్పందించారు. 'విమర్శలు చేయడం చాలా సులువు. కానీ బాధ్యత తీసుకోవడం అంత సులువు కాదు. 22ఏ జాబితా విషయంలో పొరపాటు జరిగిందని మేం బహిరంగంగానే అంగీకరించాం. ఆ పొరపాటును సరిదిద్దే బాధ్యత కూడా తీసుకున్నాం. కానీ వాళ్లు అధికారంలో ఉన్న కాలంలో ధరణి మాటున జరిగిన అక్రమాలను, పేద ప్రజల భూములను దోచుకున్న విషయాలను ఎప్పుడైనా ఒప్పుకున్నారా? క్షమాపణలు చెప్పారా? కానీ వాళ్లు మాత్రం ఈ సమస్యను రాజకీయంగా వాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. పేదవారి న్యాయబద్ధమైన భూమిలో ఒక్క అంగుళం కూడా అన్యాయం జరగనివ్వం. మేం తప్పును ఒప్పుకున్నాం. ఆ తప్పును సరిదిద్దుతున్నాం. కానీ మీకు ఆ ధైర్యం ఉందా? అబద్ధాలు, ఆరోపణలు, రాజకీయ ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరు. తప్పును అధికారం మీదకు నెట్టి చేతులు దులుపుకోవడం మా విధానం కాదు. పదేళ్లు అధికారంలో ఉన్న హరీశ్‌రావుకు ఇప్పటికీ 30 శాతం కమీషన్లు ఎందుకు గుర్తొస్తున్నాయో అర్థం కావడం లేదు. వారు ఏ పద్ధతిలో పాలించారో ప్రజలు ఇంకా మర్చిపోలేదు. అసలు కాళేశ్వరం విషయంలో జరిగిన పరిణామాలకు హరీశ్‌రావు ఏనాడైనా బాధ్యత తీసుకున్నాడా? నేను మాత్రం తప్పు జరిగిందని చెప్పి బాధ్యత తీసుకున్నా. ఇదే నాకు, హరీశ్‌కు ఉన్న తేడా'అని పొంగులేటి అన్నారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపణలపై మంత్రి పొంగులేటి స్పందిస్తూ... 'తాటాకు చప్పుళ్లకు నేను భయపడను. నాపై ఏవైనా ఆరోపణలు చేస్తే ఆధారాలతో మాట్లాడాలి. వ్యాపార రంగంలో అనేక సంస్థలతో లావాదేవీలు జరగడం సహజం. వాటిని రాజకీయ ఆరోపణలకు ఉపయోగించుకోవడం సరైంది కాదు. నేను రెండు దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్నా. రాత్రికి రాత్రి వచ్చిన వాడిని కాను. ఒక్కరోజులోనే వేల కోట్లకు ఎదిగిన వ్యక్తిని కాను. అంచెలంచెలుగా ఎదిగాను. నా నేపథ్యం ఏంటో రాష్ట్ర ప్రజలకు తెలుసు'అని పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై చంద్రబాబు మరో ముందస్తు కుట్ర

మాజీ మంత్రి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ తేల్చిచెప్పారు. మరోసారి రిజర్వేషన్ల పెంపు పేరుతో బీసీల్ని మోసం చేసేందుకు చంద్రబాబు సిద్ధమవుతున్నారని, ఈసారి కూడా తన మనుషులతో వీటిపై పిటిషన్లు వేయించి, తిరిగి ఆ నెపం వైఎస్సార్‌సీపీ మీద నెట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని అనిల్ కుమార్ యాదవ్ వెల్లడించారు. రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.నిన్న వెన్నుపోటు పార్టీ అధ్యక్షుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు.. బీసీలకు ఓ చట్టం తెచ్చి, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు, బీసీలకు వాళ్ల పార్టీనే రక్షణ అని, అత్యధిక పదవులు ఇచ్చినట్లు అసెంబ్లీలో పెద్ద ఎత్తున డప్పు కొట్టుకున్నారు. ఈ రాష్ట్ర చరిత్రలో బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలకు రాజకీయంగా రాజ్యసభ ఎంపీల నుంచి సర్పంచ్ ల వరకూ అనేక పదవులు ఇచ్చింది వైఎస్సార్‌సీపీ మాత్రమే. కానీ చంద్రబాబు మాత్రం 34 శాతం రిజర్వేషన్లు నేనే ఇస్తున్నా, దీనిపై వైఎస్సార్‌సీపీ వాళ్లు కోర్టుకు వెళ్తారని చెబుతున్నారు. వాస్తవానికి 2019లో మేం అధికారంలోకి వచ్చాక జగన్మోహన్ రెడ్డి గారు 34 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పినప్పుడు కోర్టుకు వెళ్లింది మీ బిర్రు ప్రతాపరెడ్డా కాదా అని అడుగుతున్నాం. మేం జీవో ఇచ్చి బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తే, కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారు. అయినా జగన్మోహన్ రెడ్డి గారు అప్పట్లో వెనక్కి తగ్గకుండా అంతకన్నా ఎక్కువ శాతం ఇస్తానని చెప్పి, బీసీలకు 50 శాతం రాజకీయ పదవులు ఇచ్చి చూపించారు. దీంతో ఇప్పుడు మరోసారి బీసీల్ని మోసం చేసేందుకు చంద్రబాబు సిద్ధమవుతున్నారు. తాను 34 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండానే వైఎస్సార్‌సీపీ కోర్టుకు వెళ్తుందని చెప్పడం చంద్రబాబు దురుద్దేశానికి నిదర్శనం. అంటే ఇప్పుడు 34 శాతం ఇస్తామని చెప్పి, తమ వాళ్లతో కేసులు వేయించి, తిరిగి దాన్ని 24 శాతానికి తగ్గించి అమలు చేయాలని అనుకుంటున్నారు. అప్పుడు మళ్లీ వైఎస్సార్‌సీపీ కేసులు వేసింది కాబట్టి 24 శాతం రిజర్వేషన్లే ఇవ్వాల్సి వస్తోందని మాయమాటలు చెప్పేందుకు చంద్రబాబు ప్లాన్ రెడీ చేసుకున్నారు.గతంలో జగన్మోహన్ రెడ్డి గారు 24 శాతం రిజర్వేషన్ దాటకూడదని సుప్రీంకోర్టు చెప్పినా 34 శాతం కంటే కూడా పైన 50 శాతం రిజర్వేషన్ ను రాజకీయ పదవుల్లో ఇచ్చి చూపించారు.

# బాంచన్ దొర.. ఇక వద్దు

ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలనలో సామాజిక న్యాయం, సమానమైన అవకాశాలు, జీవించడానికి స్వేచ్ఛ ఉందన్నారు. కేవలం జయంతి, వర్ధంతి రోజు వచ్చి పాపన్నగౌడ్ విగ్రహానికి దండ వేసి దండం పెట్టుకోకుండా.. నిత్యం స్ఫూర్తి నింపేలా తీర్చిదిద్దాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సూచించారు. పాపన్నగౌడ్ కేవలం ఒక కులం కోసమో, కుటుంబం కోసమో పని చేయలేదని, బహుజనులందరినీ కూడగట్టుకొని దండయాత్ర చేసి.. గోల్కొండ ఖిల్లా మీద జెండా ఎగరేసి బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన వీరుడని కొనియాడారు.మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని పెట్టుకోవడానికి మరాఠీలు ఎంత ప్రాధాన్యమిస్తారో.. తెలంగాణ బిడ్డలు కూడా పాపన్నగౌడ్ విగ్రహానికి అంతే ప్రాధాన్యమిస్తారని సీఎం అన్నారు. పాపన్నగౌడ్ పౌరుషం, పోరాటం, వీరత్వం, గొప్ప గాథను బ్రిటిషర్లు గ్రంథం రూపంలో ఇంగ్లండ్ లైబ్రరీలో పెట్టారని గుర్తు చేశారు. అదేవిధంగా ముదిరాజ్‌ల ఆరాధ్యమైన పండుగ సాయన్న పౌరుషం, పోరాటం కూడా పాలమూరు జిల్లాలో ప్రతి ఒక్కరికీ తెలుసునని రేవంత్ అన్నారు. అక్టోబరు 22న పండుగ సాయన్న జయంతిని కూడా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని ప్రకటించారు. గీత కార్మికుల వృత్తిని కాపాడే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని, నేత కార్మికులు, గీత కార్మికులు రాష్ట్రంలో ఎంతమంది ఉన్నా.. అందరికీ పెన్షన్లు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలిచ్చామని చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టు కాలువ గట్ల మీద తాటి, ఈత చెట్లను పెంచితే ఎవరితోనూ పంచాయితీలు ఉండవన్నారు. అవి పెరగడానికి మూడు నాలుగేళ్లు పట్టొచ్చేమో గానీ.. వంద ఏళ్లు ఆ వృత్తిని కాపాడటానికి పనికొస్తాయని అన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే ఫ్యామిలీ జస్టిస్, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సోషల్ జస్టిస్ జరుగుతుందని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్ర నలుమూలలా 7లక్షల ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, పదేళ్లలో కేసీఆర్ అనుకుంటే పేదలకు 20 లక్షల ఇళ్లు వచ్చేవని తెలిపారు. కానీ, వారికి ఏ రోజూ పేదోడి ఇంటిమీద ధ్యాస లేదని, పేదోడి బతుకును బాగు చేయాలనే ఆలోచన లేదని, ఆయన ఉండడానికి మాత్రం పది ఎకరాల్లో గడీ కట్టుకున్నారని విమర్శించారు. "ప్రగతి భవన్‌కు గద్దరన్న పోతే గేటు బయట కూర్చోబెట్టిండు. అందెశ్రీ పాటను పదేళ్లు బంద్ చేసిండు. మేం వచ్చాక 'జయ జయహే తెలంగాణ' పాటకు విముక్తి కలిగించాం.గద్దర్ అవార్డుల ద్వారా ఆయన పేరును శాశ్వతంగా చరిత్ర పుటల్లోకి ఎక్కించాం. మాదిగ ఉపకులాల వర్గీకరణ, బీసీల కులగణన దేశంలోనే మొట్టమొదటిగా చేశాం. కొన్ని మీరు అనుకున్నంత వేగంగా జరగకపోవచ్చు. ఎందుకంటే రూ.8.11 లక్షల కోట్ల అప్పుంది. ఈ అప్పే మా ప్రాణానికి పెద్ద ముప్పు అయింది. ఏడాది తిరిగితే రూ.75 వేల కోట్ల అసలు, మిత్తి కట్టాల్సి వస్తోంది. కేసీఆర్ చేసిన అప్పులకు, తప్పులకు ఆ పైన వచ్చిందే మనది. దాంతోనే పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం" అని సీఎం రేవంత్ వివరించారు. బావ, బామ్మర్ది చెరో దిక్కున, ఎక్కడ పడితే అక్కడ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్‌లనుద్దేశించి రేవంత్ అన్నారు. వాటిని ప్రజలు నమ్మకపోవడంతో కర్ణాటక, మహారాష్ట్రకు వెళ్లి అఘోరా పూజలు చేస్తున్నారని ఆరోపించారు.మన తలరాతను మనం మార్చుకోలేమని, కానీ.. మన పిల్లల తలరాతను మనం మార్చ వచ్చునని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కులవృత్తిని గౌరవించాలని, పిల్లలను మాత్రం చదివించాలని సూచించారు. పదేళ్లు ఏలిన వారు.. తమ ప్రభుత్వంపై వారి సొంత మీడియాలో, సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను ప్రసారం చేస్తున్నారని మండిపడ్డారు. "ఆనాటి ప్రభుత్వం మీరు బర్రెలు, గొర్రెలు పెంచుకోండి.. చేపలు పట్టుకోండి.. చెప్పులు కుట్టుకోండి.. చీరలు నేయండి.. కల్లు గీయండి అని చెప్పింది. వాళ్ల పిల్లలు మాత్రం రాజ్యాలు ఏలుతారని చెప్పింది. మా ప్రభుత్వం మాత్రం అన్నివర్గాల వారి పిల్లలకు ఉన్నత విద్యను అందిస్తోంది. మన పిల్లలు రాజ్యాన్ని ఏలాలంటే చదువొక్కటే పరిష్కారం" అని రేవంత్ అన్నారు.

## ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం నా రాజకీయ జీవితంలో చూడలేదు

సభకు హాజరుకాకుండా బయట ఎంత మాట్లాడినా ప్రాధాన్యత ఉండదని తెలిపారు. గతంలో తాను సవాల్ చేసి అసెంబ్లీ నుంచి బయటకు వచ్చినప్పటికీ, తమ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం చివరి వరకు సభలోనే ఉంటూ ప్రజాసమస్యలపై పోరాడారని గుర్తుచేశారు. కానీ వైసీపీ నేతలు మాత్రం సభకు రాకుండా తప్పించుకోవడం వింతగా ఉందని, ప్రజాస్వామ్యాన్ని చులకన చేస్తున్న జగన్‌కు అసలు రాజకీయాలు అవసరమా అనే అనుమానం ప్రజల్లో కలుగుతోందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే జగన్ అసెంబ్లీ నుంచి తప్పించుకుంటున్నారని, డీఎస్సీ అంశంపై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ హయాంలో కోత పెట్టిన బీసీ రిజర్వేషన్లను తమ ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించిందని, ఈ నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలు స్వాగతిస్తుంటే జగన్ ఇంకా బురదజల్లడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.దశాబ్దాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభానికి సమీపిస్తున్న వేళ, ప్రాజెక్టు కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇప్పటికే పలు దఫాలుగా పరిహారం అందించిన ప్రభుత్వం, తాజాగా మరో రూ.200 కోట్ల రూపాయల పరిహారాన్ని విడుదల చేసింది. ఈరోజు శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా నిర్వాసిత కుటుంబాల ప్రతినిధులకు ఈ చెక్కును అందజేశారు. ఈ విడుదలతో కలిపి ఇప్పటివరకు వెలిగొండ నిర్వాసితులకు ప్రభుత్వం రూ.518 కోట్ల మేర పరిహారం అందించినట్లయింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన రైతులు, నిర్వాసితుల త్యాగాలను ప్రభుత్వం ఎన్నటికీ మరవదని స్పష్టం చేశారు. "త్యాగం మీది, వారికి అండగా నిలవాల్సిన బాధ్యత మాది. వెలిగొండ నిర్వాసితులను గతంలో ఆదుకున్నది మా ప్రభుత్వమే, ఇప్పుడు కూడా అండగా నిలుస్తున్నాం. మిగిలిన పరిహారాన్ని కూడా వీలైనంత త్వరగా విడుదల చేస్తాం. మంచి చేసే ప్రభుత్వాలను ప్రజలు గుర్తించాలి" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అండగా నిలిచి, తమకు భరోసా కల్పించడం పట్ల నిర్వాసిత కుటుంబాలు హర్షం వ్యక్తం చేశాయి. ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు తెలిపారు.

**రూ.518 కోట్లకు చేరిన పరిహారం**

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ముంపునకు గురవుతున్న గ్రామాల్లోని నిర్వాసితులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో భరోసా కల్పిస్తోంది. ఇందులో భాగంగా, సొంతంగా ఇళ్లు నిర్మించుకున్న వారికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) కింద పరిహారం చెల్లిస్తున్నారు. గతంలో 2,557 కుటుంబాలకు ఓటీఎస్ కింద రూ.318 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. తాజాగా మరో 1,600 కుటుంబాలకు రూ.200 కోట్లను అందించింది. దీంతో మొత్తం 4,157 నిర్వాసిత కుటుంబాలకు రూ.518 కోట్ల పరిహారం అందింది.పరిహారంతో పాటు పునరావాసంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. నిర్వాసితుల కోసం మొత్తం 7 పునరావాస కాలనీలను అభివృద్ధి చేస్తుండగా, ఇప్పటికే వేములకోట మినహా మిగిలిన 6 కాలనీలలో మౌలిక సదుపాయాల పనులు పూర్తయ్యాయి. విద్యుత్, తాగునీరు, రోడ్లు వంటి అన్ని వసతులు కల్పించడంతో నిర్వాసిత కుటుంబాలు తమకు కేటాయించిన ఇళ్లకు తరలివెళ్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భారీగా అక్రమాలు జరిగాయని సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఏపీ శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 315 ప్రకారం ఏపీపీఎస్సీ ఏర్పడిందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర సర్వీసుల్లోకి వచ్చే అధికారులను గ్రూప్-1 పరీక్షల ద్వారా ఎంపిక చేస్తారని, ఎంతో శ్రమించి అభ్యర్థులు ఉద్యోగాలు సాధిస్తారని చెప్పారు. అలాంటి పరీక్షల్లో గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపించారు.ప్రజలు, ఉద్యోగార్థులు ఈ అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ జవాబుదారీతనానికి వేదిక అని, ఇక్కడి నుంచే ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా ఏపీపీఎస్సీలో కట్టుదిట్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2019-24 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని తాను చాలాసార్లు చెప్పానని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వంలోని వివిధ వ్యవస్థలపై ప్రజల్లో విశ్వాసం పోయేలా గత పాలకులు వ్యవహరించారని విమర్శించారు. 2018లో గ్రూప్-1 సర్వీసులకు నోటిఫికేషన్ విడుదల చేయగా 1.14 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని చంద్రబాబు తెలిపారు. వారిలో 325 మందిని షార్ట్‌లిస్ట్ చేశారని చెప్పారు. పదో తరగతి పరీక్షల జవాబు పత్రాలను అత్యంత భద్రత మధ్య పోలీసు ఎస్కార్ట్‌తో తరలిస్తామని, అలాంటిది రాష్ట్రాన్ని పాలించే అధికారులను ఎంపిక చేసే పరీక్షల విషయంలో మరింత భద్రత ఉండాలని అన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరించారని ఆరోపించారు.గ్రూప్-1 పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో డిజిటల్ విధానాన్ని పక్కనపెట్టి మాన్యువల్ మూల్యాంకనం చేయాలని హైకోర్టు ఆదేశించినట్లు చంద్రబాబు తెలిపారు. అయినప్పటికీ కోర్టును తప్పుదోవ పట్టించేలా అఫిడవిట్లు దాఖలు చేసి వ్యవహరించారని ఆరోపించారు. కోర్టు ఉత్తర్వుల తర్వాత పరిస్థితిని సరిదిద్దుకోవాల్సి ఉండగా, హాయ్‌లాండ్‌లో మూల్యాంకనం కోసం రూ.1.19 కోట్ల పనులకు ఉత్తర్వులు ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ నియామకాలు కూడా చేశారన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలను పక్కనపెట్టి ప్రైవేటు వ్యక్తులకు మూల్యాంకన బాధ్యతలు అప్పగించారని సీఎం విమర్శించారు.

## కూటమి కుట్రలను ఎదుర్కొంటూ యుద్ధం చేయాలి

పిలుపునిచ్చారు. బుధవారం ఆయన.. రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నేతలతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఇంఛార్జి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ఏ ఒక్క వర్గమూ కూడా సంతోషంగా లేదన్నారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకత స్థానిక ఎన్నికల్లో కనబడకుండా చేసేందుకు పోలీసులను ప్రయోగిస్తారు. అన్నీ ఎదుర్కొని యుద్ధం చేయాలి. మనకు అత్యంత ప్రజాదరణ ఉంది. అందుకే తప్పకుండా గెలుస్తాం" అని వైఎస్ జగన్ తేల్చి చెప్పారు."రాష్ట్రంలో దారుణంగా దిగజారిన శాంతి భద్రతలు. ఇసుక, మట్టి, మద్యం మాఫియాలు. గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన పోలీసులు. ఆ స్థాయికి దిగజారిన వ్యవస్థలు. ఆ ఘటన నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కుట్రలు చేస్తున్నారు. రాజమండ్రిలో డాక్టర్ ప్రియాంకను దారుణంగా చంపారు. కారుతో పదే పదే ఢీకొట్టి ప్రాణం తీశారు. అయినా కేసు బయటకు రాకుండా తొక్కి పెట్టే ప్రయత్నం చేశారు. అంత దారుణంగా పోలీసులు, అధికార పార్టీ వారు కుమ్మక్కై పని చేస్తున్నారు" అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు."రాష్ట్ర ప్రజలందరికీ వెన్నుపోటు పొడిచిన వెన్నుపోటు పార్టీ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ నిలబెట్టుకోలేదు. విద్యార్థులు, రైతులు, అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలు, ఉద్యోగులు, వ్యాపారులు.. ఇలా ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు. అందుకే వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం మీద రెండేళ్లలోనే తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. అదే సమయంలో మన వైఎస్సార్‌సీపీపై రోజురోజుకీ ప్రజాదరణ పెరుగుతోంది.అందుకే నాటి గత మన ఐదేళ్ల పరిపాలనను, ఇప్పుడు వెన్నుపోటు పార్టీ కూటమి పాలనతో పోల్చి చూస్తున్నారు. దీనిపై ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది. మరో ఏడాదిలో నా పాదయాత్ర మొదలవుతుంది. ఆ తర్వాత ఏడాది ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ఎప్పుడు జరిగినా మనదే విజయం. నిత్యం ప్రజలతో మమేకమై పని చేయండి" అంటూ వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు అందరూ సిద్ధం కావాలని వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు.గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని స్పష్టం చేశారు. బుధవారం తాడేపల్లిలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నేతలతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇంఛార్జి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణతో పాటు స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని ఆయన అన్నారు. ఏ ఒక్క వర్గమూ ఈ ప్రభుత్వ పాలనలో సంతోషంగా లేదన్నారు. ప్రజల్లో ఉన్న ఈ వ్యతిరేకత స్థానిక ఎన్నికల్లో కనబడకుండా చేసేందుకు అధికార పార్టీ పోలీసులు ప్రయోగిస్తోందని ఆరోపించారు. వీటన్నింటినీ ఎదుర్కొని ధైర్యంగా యుద్ధం చేయాలని కోరారు. మన పార్టీకి ప్రజల్లో అత్యంత ప్రజాదరణ ఉందని, అందుకే స్థానిక ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తామని వైఎస్ జగన్ ధీమా వ్యక్తం చేశారు.

## 37 డిగ్రీ కాలేజీలకు కొత్త భవనాలు.. 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలు

అదేవిధంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించామని శాసనసభలో ప్రకటించారు.ఇవాళ శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, ప్రస్తుతం ఆ కళాశాలలో విద్యార్థుల సంఖ్య 103కి చేరిందని, కళాశాలకు అవసరమైన భూమి అందుబాటులో ఉందని చెప్పారు. ప్రత్యేక పథకం కింద ఆళ్లగడ్డ కాలేజీకి కొత్త భవనం, ధ్వంసమైన ప్రహరీ గోడ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అవసరమైన టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు ల్యాబ్స్, కంప్యూటర్లు, బెంచీలను ఎమ్మెల్యే కోటా నిధుల (గ్రా4) కింద సమకూర్చుకోవాలని సూచించారు. ఒక్కో డిగ్రీ కళాశాల పూర్తిస్థాయిలో నిర్మించడానికి సుమారు రూ.15 కోట్లు ఖర్చవుతుందని, దశలవారీగా అన్ని కాలేజీలకు మౌలిక వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో గ్రంథాలయాల వ్యవస్థను బలోపేతం చేయడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని లోకేశ్ తెలిపారు. కడపలో గ్రంథాలయ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే మాధవీ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, రాబోయే తొమ్మిది నెలల్లో పనులు పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం గ్రంథాలయాలకు చెందాల్సిన సెస్సు నిధులను ట్రెజరీకి మళ్లించిందని, తాము అధికారంలోకి వచ్చాక ఆ నిధులను తిరిగి గ్రంథాలయ శాఖకు అందేలా చర్యలు తీసుకున్నామని వివరించారు.మంగళగిరిలో కోటి రూపాయలతో ఏర్పాటు చేసిన మోడల్ లైబ్రరీ విజయవంతమైందని, రాత్రి 8 గంటల తర్వాత కూడా 300 మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పూర్వ విద్యార్థులు సీఎస్ఆర్ నిధుల ద్వారా సహకరిస్తే గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేయవచ్చని పిలుపునిచ్చారు.అమరావతిలో గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్, తెలుగు కల్చరల్ సెంటర్‌తో అనుసంధానించి దేశంలోనే అత్యుత్తమ సెంట్రల్ లైబ్రరీని నిర్మించనున్నట్లు లోకేశ్ ప్రకటించారు. త్వరలోనే దీని డిజైన్ ఖరారు చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. దీనికి దీటుగా విశాఖపట్నంలోని ఆంధ్రాయూనివర్సిటీ కేంద్రంగా ఒక జోనల్ లైబ్రరీని, రాయలసీమ కేంద్రంగా మరో అత్యాధునిక జోనల్ లైబ్రరీని అన్ని హంగులతో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పుస్తక పఠనం పిల్లల్లో సృజనాత్మకతను పెంచుతుందని, వారిని స్మార్ట్‌ఫోన్లు, ఐప్యాడ్‌లకు దూరం చేయడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్లపై కొందరు ఉద్దేశపూర్వకంగా అపోహలు సృష్టిస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. డేటా సెంటర్లకు అవసరమైన నీరు, విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ఉందని, దీనివల్ల ప్రజలకు గానీ, సాగునీటికి గానీ ఎలాంటి ఇబ్బంది ఉండదని అసెంబ్లీ వేదికగా ఆయన హామీ ఇచ్చారు. నేడు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సుదీర్ఘంగా సమాధానమిచ్చారు.డేటా సెంటర్లకు నీటి కేటాయింపులపై వస్తున్న ఆందోళనలు అనవసరమని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. "గోదావరి నుంచి ఏటా సగటున 3,000 టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది.

## వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో లైసెన్స్‌డ్ సర్వేయర్‌ల సమస్యలపై బీఆర్‌ఎస్ గళమెత్తుతుంది

బుధవారం తెలంగాణభవన్‌లో లైసెన్స్‌డ్ సర్వేయర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నుంచి డబ్బులు రాక, ఇల్లు గడువక, ఆర్థిక భారం పెరిగి లైసెన్స్‌డ్ సర్వేయర్‌లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. సర్వే చేయడం ద్వారా ఎకరాకు రూ.60 వస్తుందని, ఆ 60 రూపాయలు బండి పెట్రోల్‌కు కూడా సరిపోదని, అలాంటప్పుడు సర్వేయర్‌లు బతికేది ఎట్లా అని హరీశ్‌రావు ఆవేదన వెలిబుచ్చారు. సర్వేయర్‌ల సమస్యలపై తాము ప్రభుత్వంతో పోరాడుతామని చెప్పారు. సెప్టెంబర్ నెలలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని, ఆ సమావేశాల్లో ఒకరోజు తాము లైసెన్స్‌డ్ సర్వేయర్‌ల సమస్యలపై గళమెత్తుతామని హామీ ఇచ్చారు. సర్వేయర్‌లు అధైర్యపడవద్దని, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ప్రజాపాలనగా లేదని ప్రజా కంటక పాలనగా కొనసాగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే, మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆరోపించారు.బుధవారం తెలంగాణ భవన్‌లో లైసెన్స్ సర్వేయర్ల సమావేశంలో మాట్లాడారు.ప్రభుత్వం 70వేల ఉద్యోగాలు ఇచ్చామని, గొప్పలు చెప్పుకోవడమే తప్ప, వారికి జీతాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. జీతాలు ఇవ్వం మీరు రైతుల దగ్గర లంచాలు తీసుకోండి అని ప్రభుత్వం పరోక్షంగా సూచిస్తుందని విమర్శించారు. యువత సాధించనది ఏదీ లేదని, ఇటీవల కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు కూడా జెన్ జీ పోరాటాన్ని గుర్తు చేసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. తెలంగాణలో కూడా అదే పరిస్థితి వస్తుందని జోస్యం చెప్పారు.ప్రభుత్వం పని చేస్తే ప్రతిపక్ష పార్టీ వద్దకు ప్రజలకు ఎందుకు వస్తారని ప్రశ్నించారు. సర్వేయర్ల సమస్యలు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే ఇద్దరు సర్వేయర్లు ఆత్మహత్య చేసుకున్నారని, వారి సమస్యలనువచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ ప్రస్తావిస్తుందని వెల్లడించారు. ఉద్యోగాల విషయంలో రేవంత్ రెడ్డి అబద్ధాలు ఆడుతున్నారని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటికి రియల్ ఎస్టేట్ బాగా తెలిస్తే.. బీఆర్ఎస్ కు పోరాటం తెలుసని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. 22 ఏ విషయంలో పది రోజుల్లోనే మంత్రి పొంగులేటి మాట మార్చారని 10 రోజుల క్రితం ఒక్క ఎకరా కూడా 22ఏ లో పెట్టలేదని చెప్పిన మంత్రి ఇవాళ క్షమాపణలు చెబుతున్నారని, నిషేధిత జాబితా గురించి 4 నెలల క్రితమే సీఎంకు చెప్పానని మంత్రి కోమటిరెడ్డి అంటున్నారని కోమటి రెడ్డి చెప్పినప్పుడే సీఎం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. ఇదంతా సీఎం, మంత్రికి తెలియకుండానే జరుగుతోందా సీఎంకు ఈ విషయం తెలియకపోతే పొంగులేటిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అవాళ తెలంగాణ భవన్‌లో '22ఏ ప్రొహిబిటెడ్ ల్యాండ్స్' బాధితులు హరీశ్ రావును కలిసి తమ గోడును వెళ్లబుచ్చు కున్నారు.

# గ్రామాల్లో మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి

## – బీజేపీ నాయకుడు నవీన్ రెడ్డి



తుగ్గలి(స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 19పత్తికొండ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కల్పించిన ట్యాప్ కనెక్షన్ల ద్వారా ప్రజలకు సక్రమంగా తాగునీరు అందేలా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ పత్తికొండ నియోజకవర్గ నాయకుడు తుగ్గలి నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం తుగ్గలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం లోని అనేక గ్రామాల నుంచి తాగునీటి సమస్యలపై తనకు నిరంతరం ఫోన్‌లు, సందేశాలు వస్తున్నాయని తెలిపారు. ప్రజలకు అత్యవసరమైన కనీస అవసరం తాగునీరు కూడా అందకపోతే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడటంతో పాటు ప్రభుత్వంపై ప్రతికూల భావన ఏర్పడే అవకాశం ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి ఇంటి వద్దే తాగునీరు అందించాలనే లక్ష్యంతో ట్యాప్ కనెక్షన్లు కల్పిస్తుంటే, వాటిని ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా చేయాల్సిన బాధ్యత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై ఉందని నవీన్ రెడ్డి పేర్కొన్నారు. ట్యాప్ కనెక్షన్ ఇవ్వడం మాత్రమే కాదు.. ఆ ట్యాప్ ద్వారా నీరు రావడమే జల్ జీవన్ మిషన్ అసలు లక్ష్యం అని అన్నారు.అయితే క్షేత్రస్థాయిలో పథకం అమలు, నీటి సరఫరా, పైపులైన్ల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతో పలు గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.పత్తికొండలోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈఈ, మండల స్థాయిలో పనిచేస్తున్న ఏఈలు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రత్యేక అధికారులతో సమన్వయం చేసుకుని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య ఉండకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలకు తాగునీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి అనవసరంగా చెడ్డపేరు వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను అధికారులు సీరియస్‌గా తీసుకుని వెంటనే స్పందించాలి అని నవీన్ రెడ్డి అన్నారు.ఇకనైనా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి పత్తికొండ నియోజకవర్గంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఈ విషయాన్ని ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ గారు, జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం చర్యలు కోరుతామని తెలిపారు.అవసరమైతే ప్రజలతో కలిసి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యంపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు కూడా తాను సిద్ధంగా ఉన్నానని తుగ్గలి నవీన్ రెడ్డి స్పష్టం చేశారు

## కొండా సుస్మిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం: మల్లు రవి

ఢిల్లీ: మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠను దెబ్బతీసేలా సుస్మిత వ్యాఖ్యలు ఉన్నాయని కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. పార్టీకి సంబంధించిన లక్ష్మణ రేఖను ఎవరు అతిక్రమించినా చర్యలు తప్పవని మల్లు రవి స్పష్టం చేశారు. కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై పూర్తి సమాచారాన్ని తెప్పించుకున్న తర్వాత ఆమెపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## – తుగ్గలి ఎస్సై నరేష్



తుగ్గలి (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 19 మండల పరిధిలోని గ్రామాల్లో శాంతిభద్రతలు పరిరక్షించడం,మహిళా భద్రత,సైబర్ మోసాలు, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తుగ్గలి ఎస్సై నరేష్ ఎద్దులదొడ్డి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలియని నంబర్ల నుండి వచ్చే ఐవిఆర్ఎస్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని,అనుమానం వస్తే వెంటనే 1930 కు ఫిర్యాదు చేయాలని సూచించారు.మహిళలు,వృద్ధుల భద్రతకు పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని, సమస్యలుంటే 100,181 డయల్ చేయాలని తెలిపారు.అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్,సీట్ బెల్ట్ వాడాలని,మద్యం సేవించి వాహనం నడపొద్దని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి పోలీస్ సిబ్బంది,గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని గృహ నిర్వాహకులను ఆశీర్వదించిన జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాసరాజు





నందలూరు (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 19 రాజంపేట పట్టణంలోని విద్యానగర్‌లో పెనిగలపాటి పిచ్చయ్యనాయుడు నూతన గృహ ప్రవేశ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు ముఖ్య అతిథిగా హాజరై, నూతన గృహ యజమానులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన గృహంలో సుఖశాంతులు, సంతోషాలు, ఆయురారోగ్యాలు సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షించా రు.ఈ గృహప్రవేశ కార్యక్రమంలో, నందలూరు మండల మాజీ జడ్ పి టి సి యల్లటూరు శివరామరాజు, కావుటూరి సుబ్రహ మ్యం నాయుడు (మణి)నాగిరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, పీవీఆర్ కుమార్, పెడకాల సుధాకర్, నాగేశ్వరరాజు, రామ గోవిందరాజు, పత్తి నారాయణ, చిట్టే భాస్కర్,నందలూరు మండలం నాగిరెడ్డి పల్లి మాజీ ఎం పి టి సి మాడపూరి శ్రీరాములు, గూడూరు సుధాకర్ రాజు, శివయ్య నాయుడు, ముమ్మడిరాజు శివశంకర్ రాజు, రుద్రరాజు సాయిరాజు, పోలి ప్రసాద్ తదితరులు పాల్గొని నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకం

## జనసేన జిల్లా జాయింట్ సెక్రటరీ దూదేకుల ఖాసీం సైదా





దుగురాళ్ల (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 19: రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై జనసేన జిల్లా జాయింట్ సెక్రటరీ దూదేకుల ఖాసీం సైదా హర్షం వ్యక్తం చేశారు. బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని మరింత పెంచే ఈ నిర్ణయం చారిత్రాత్మక ఘట్టమని ఆయన పేర్కొన్నారు. బీసీలకు సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బీసీలకు 20 శాతం రిజర్వేషన్లను అమల్లోకి తీసుకువచ్చారని ఖాసీం సైదా గుర్తు చేశారు. నాడు ఎన్టీఆర్ బీసీలకు రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతికి బాటలు వేస్తే.. నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరో అడుగు ముందుకు వేసి బీసీల రిజర్వేషన్ కోటాను 34 శాతానికి పెంచడం సంతోషకరమన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు అధిక ప్రాతినిధ్యం లభించడం ద్వారా గ్రామస్థాయి నుంచి రాజకీయంగా బీసీలు మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధులుగా బీసీల సంఖ్య పెరగడం వల్ల వారి సమస్యలను పాలనలో మరింత సమర్థవంతంగా ప్రస్తావించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారికి మరింత భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకుని బీసీలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

# రాజంపేటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవ వేడుకలు.





నందలూరు (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 19 కడప జిల్లా రాజంపేటలో ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవ వేడుకలను అన్నమయ్య ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు జ్యోతి సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలుత కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జ్యోతి సాయికుమార్ మాట్లాడుతూ.. పుట్టుక నుంచి మరణం వరకు ప్రతి సందర్భంలోనూ ఫోటోకు సమాజంలో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఫోటోగ్రఫీ వృత్తిపై ఆధారపడిన వారిని ప్రభుత్వం గుర్తించి, సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని కోరారు.అనంతరం యూనియన్ సలహాదారుడు రమణ సహకారంతో పేదలకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిన్నయ్య, కోశాధికారి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి సుబ్బు, జాయింట్ సెక్రటరీ సురేంద్ర, సభ్యులు సునీల్,జంగిటి రమేష్, శ్రీను, నరేంద్ర, మనోజ్, రమణ, కిషోర్, నగేష్, మాజీ అధ్యక్షులు మందా సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వరుడును ఆశీర్వదించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



కావలి(స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 19కావలి పట్టణానికి చెందిన పల్లపు చిట్టిబాబు సుజాత దంపతుల కుమారుడు వెంకట భార్గవ్ గంధపు మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది.కావలి పట్టణంలోని 29వ వార్డులో ఉన్న వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన గంధపు నలుగు కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వేడుక ప్రదేశానికి చేరుకున్న ఎమ్మెల్యే కి వరుడి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు.ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నూతన వరుడు వెంకట భార్గవ్‌ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు,స్థానిక ప్రజలు మరియు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వరుడికి శుభాకాంక్షలు తెలిపారు.

## నందలూరు మండలం చింతకాయపల్లిలో వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి



నందలూరు (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 19 నందలూరు మండలం చింతకాయపల్లి గ్రామానికి చెందిన చిన్న ఎల్లమ్మ కుమారుడి వివాహ వేడుక బుధవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు వైఎస్ఆర్సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి, వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవితాంతం కలిసి ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, వివాహ వేడుకలో పాల్గొన్న అతిథులతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో నందలూరు మండల వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# చేబ్రోలులో 'ఈగల్ పల్లెబాట'









## డ్వాక్రా మహిళలకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన

కాకినాడ జిల్లా (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 19 గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో బుధవారం 'ఈగల్ పల్లెబాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఈగల్ సీఐ జి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గంజాయి, మత్తు పదార్థాలు, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తుల జీవితాలతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలని, వారికి సరైన మార్గదర్శనం అందించాలని సూచించారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు లేదా సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.డ్వాక్రా మహిళలు మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని, తమ కుటుంబ సభ్యులు, పిల్లలు, యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేలా అవగాహన కల్పించాలని సీఐ సూచించారు.అనంతరం డ్వాక్రా మహిళలతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, డ్రగ్స్ నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఈగల్ సీఐ జి. వెంకటేశ్వరరావు, ఏపీఎం విజయలక్ష్మి, సీసీ వెంకటరమణతో పాటు ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో పేరు నమోదైన శుభ సందర్భంగా పేద పిల్లలకు భోజనం ప్యాకెట్లు వితరణ

## కావలి వాసి ఎ.సీతాలక్ష్మికి దక్కిన అరుదైన గౌరవం





కావలి(స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 19కావలి పట్టణంలోని వెంగళరావు నగర్లో నివాసం ఉంటున్న విశ్రాంత ఉపాధ్యాయురాలు ఎ.సీతాలక్ష్మి సెంట్రల్ చిన్మయి మిషన్ ట్రస్ట్ ఇటీవల ఆన్‌లైన్‌లో నిర్వహించిన భగవద్గీత 15వ అధ్యాయ పఠనంలో 8,277 మంది పాల్గొని గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ సాధించారు వారిలో కావలి పట్టణం వెంగళరావు నగర్ కు చెందిన శ్రీమతి ఎ. సీతాలక్ష్మి పేరు కూడా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదైన శుభ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సంయుక్త సేవా సంస్థ ద్వారా కావలి పట్టణ పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన కాలనీలోని పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ కావలి పట్టణం వాసి ఎ సీతాలక్ష్మి పేరు గిన్నీస్ వరల్డ్ బుక్‌లో నమోదు కావడం కావలి పట్టణానికే గర్వకారణం అని తెలిపారు.ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.ఈ శుభ సందర్భంగా పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయించిన సీతాలక్ష్మి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.సీతాలక్ష్మి ఇలాంటి అరుదైన రికార్డులు మరెన్నో అందుకోవాలని తెలిపారు.

# వినాయక చవితి గణేష్ ఉత్సవాలకు భూమి పూజ



## భూమి పూజ చేసిన టిడిపి రాష్ట్ర కార్యా నిర్వాహక కార్యదర్శి మలిశెట్టి దంపతులు.





కావలి:(స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 19కావలి పట్టణంలోని శ్రీ కలుగోళ్ల శాంభవి అమ్మవారి ఆలయం ఆవరణలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే గణేష్ ఉత్సవాలకు బుధవారం టిడిపి రాష్ట్ర కార్యా నిర్వాహక కార్యదర్శి స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ మలిశెట్టి వెంకటేశ్వర్లు,మాజీ కౌన్సిలర్ మలిశెట్టి విజయలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ చేసారు.అనంతరం ఉత్సవాలలో ప్రతిష్టించనున్న గణేష్ విగ్రహ నమూనా ప్లెక్సీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మలిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా శ్రీ కలుగోళ్లశాంభవి అమ్మవారు ఆలయంలో ఎంతో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించామని ఈ సంవత్సరం 10వ సంవత్సరం దశాబ్ది ఉత్సవాలు నిర్వహించేందుకు కమిటీ సభ్యులతో కలిసి ఈరోజు ప్రత్యేక పూజలు చేసి భూమి పూజ చేశామన్నారు .సెప్టెంబర్ 14 వ తేదీ నుంచి నిర్వహించే ఈ ఉత్సవాలు 23వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు.ఈ సంవత్సరం విష్ణుమూర్తి అవతారంలో ఉండే 21 అడుగుల గణేష్ విగ్రహాన్ని నెలకొల్పనున్నట్లు తెలిపారు. అలానే తొమ్మిది రోజులపాటు వైభవంగా నిర్వహించే ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యాక్రమాలు, వివిధ సినీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలానే 2012 సంవత్సరంలో మొదటిగా గణేష్ ఉత్సవాలు ప్రారంభించామని అప్పటి ఎమ్మెల్యే గా ఉన్న బీద మస్తాన్ రావు ఇప్పటి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అప్పటి నుంచి ఇప్పటివరకు రాజకీయలకు అతీతంగా అనేకమంది రాజకీయ నాయకులు వ్యాపారస్తులు పట్టణ ప్రజలు ఎంతోమంది సహకరించారని అలానే ఈసారి కూడా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ లు అమరా వేదగిరి, విజయలక్ష్మి, కూరపాటి శ్రీనివాసులు,టిడిపి నేతలు జనగర్ల మనోహర్,బొంత శ్రీనివాసులు,తుమ్మల కృష్ణ, చిన్నకోటయ్య,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సుందర్, గునుపూడి కృష్ణ,పట్నం శివ, సుధీర్,చేగు నారాయణ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలు మున్సిపాలిటీలో వార్డుల పునర్విభజన





కాకినాడ (స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 192011 జనాభా లెక్కల ఆధారంగా గొల్లప్రోలు పురపాలక సంఘం పరిధిలో ప్రస్తుతం ఉన్న 20 వార్డులను 23 వార్డులుగా పునర్విభజించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నం.64, తేదీ 24.03.2026తో పాటు, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ వారి ఆర్.సి. నం.13032/2/2026/ఎ1-2, తేదీ 01.04.2026 ఉత్తర్వుల ప్రకారం వార్డుల పునర్విభజనకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేశారు.సదరు ప్రతిపాదనలను పరిశీలించిన కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు ఆర్.సి. నం.13033/62/2026-ఎ1, తేదీ 14.08.2026 ద్వారా వార్డుల పునర్విభజన ప్రతిపాదనలను ఆమోదించారు.తదనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ నం.419, తేదీ 19.08.2026 ద్వారా గొల్లప్రోలు పురపాలక సంఘానికి సంబంధించి 23 వార్డులకు సంబంధించిన సరిహద్దులతో కూడిన సవరణ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.ఈ నోటిఫికేషన్‌ను ప్రజల సమాచారార్థం పురపాలక సంఘం కార్యాలయ నోటీసు బోర్డుతో పాటు తహసీల్దార్ కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, శాఖా గ్రంథాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాల్లో 19.08.2026 నుంచి అందుబాటులో ఉంచినట్లు గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.కావున వార్డుల పునర్విభజనకు సంబంధించిన వివరాలను ప్రజల పరిశీలనార్థం తెలియజేస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.







# పెంచలకోన రాపూర్ ఘాట్ రోడ్డులో చిరుత సంచారం

## ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచన

ఓబులవారిపలి(స్ఫూర్తి పత్రిక) ఆగస్టు 19చిట్వేలు: తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలు మండలంలోని పెంచలకోన--రాపూర్ ఘాట్ రోడ్డులో మూడో మలుపు వద్ద చిరుత పులి కనిపించినట్లు భక్తులు, ప్రయాణికుల నుంచి సమాచారం అందుతోంది. కారులో పెంచలకోనకు వెళ్తున్న భక్తులకు చిరుత కనిపించినట్లు సమాచారం.చిరుత సంచారానికి సంబంధించిన సమాచారాన్ని సంబంధిత అధికారులు నిర్ధారించే వరకు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండటం మంచిదని స్థానికులు సూచిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో బైక్‌పై ప్రయాణించే వారు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి. వాహన వేగాన్ని తగ్గించి, అటవీ ప్రాంతంలో ఎక్కడా ఆగకుండా ప్రయాణించాలని సూచిస్తున్నారు.చిరుత కనిపించినట్లు సమాచారం వచ్చిన ప్రాంతంలో ప్రయాణికులు గుంపులుగా కాకుండా జాగ్రత్తగా వెళ్లడంతో పాటు, వన్యప్రాణులను వెంబడించడం, ఫోటోలు లేదా వీడియోల కోసం దగ్గరకు వెళ్లడం వంటి చర్యలకు పాల్పడకూడదని కోరుతున్నారు.

# జియో దివాళి ధమాకా




టెలికం దిగ్గజం జియో..దివాళి ధమాకా ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన చౌకైన 4జీ ఫీచర్ ఫోన్‌ను రూ.699కి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. 4జీ నెట్‌వర్క్ పరిధిలోకి మరింత మంది యూజర్లను తీసుకురావాలనే ఉద్దేశంతో ఇటీవల విడుదల చేసిన ఫీచర్ ఫోన్లను దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని భారీగా తగ్గించినట్లు పేర్కొంది. స్వల్ప కాలం మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉండనున్నదని పేర్కొంది. ఈ ఫోన్‌తోపాటు నెలవారి ప్లాన్‌ను ఉచితంగా అందిస్తున్నది. ఈ ఆఫర్ కింద అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్‌తోపాటు 14జీబీ డాటా, 455 లైవ్ టీవీ చానెళ్లను తిలకించవచ్చును.

# 92 వేల కార్లు రీకాల్ చేసిన హెూండా ఇండియా కారణమిదే




ప్రముఖ కార్ల తయారీ సంస్థ హెూండా ఇండియా వివిధ మోడల్ కార్లు 90,468 యూనిట్లు రీకాల్ చేస్తున్నట్లు ప్రకటించింది. మరో 2,204 కార్లలో స్పేర్ పార్టులు మార్చాల్సి ఉందని పేర్కొంది. ఇందులో హెూండా సిటీ, హెూండా అమేజ్, హెూండా బ్రియో, హెూండా బీఆర్-వీ, హెూండా డబ్ల్యూఆర్-వీ, హెూండా జాజ్, హెూండా అకార్డ్ ఉన్నాయి. 2017 సెప్టెంబర్ నుంచి 2018 జూన్ మధ్య తయారైన కార్లను రీకాల్ చేస్తున్నట్లు తెలిపింది. ఈ కార్లలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపుల్లో డిఫెక్టివ్ ఇంపెల్లర్స్ ఉన్నాయని పేర్కొంది. దీనివల్ల ఇంజిన్ అర్థంతరంగా ఆగిపోవడం లేదా ఇంజిన్ స్టార్ట్ కాకపోవడం గానీ జరుగుతుందని తెలిపింది. డిఫెక్టెడ్ కార్లలో ఫ్యుయల్ పంప్ ఉచితంగా రీప్లేస్ చేస్తామని వెల్లడించింది. నవంబర్ ఐదో తేదీ నుంచి దశల వారీగా రీప్లేస్ చేస్తామని వివరించింది.

**మోడల్ కారు %-% ఉత్పత్తి సమయం %-% ప్రభావితమైన యూనిట్లు**
**అమేజ్ %-% 2017 సెప్టెంబర్ 19 నుంచి 2018 జూన్ 30 %- 18,851**
**బ్రియో %-% 2017 ఆగస్టు 8 నుంచి 2018 జూన్ 27 %- 3,317**
**బీఆర్-వీ %-% 2017 సెప్టెంబర్ 26 నుంచి 2018 జూన్ 14 %- 4,386**
**సిటీ %-% 2017 సెప్టెంబర్ 4 నుంచి 2018 నుంచి జూన్ 29 %- 32,872**
**జాజ్ %-% 2017 సెప్టెంబర్ 4 నుంచి 2018 జూన్ 29 %- 16,744**
**డబ్ల్యూఆర్-వీ %-% 2017 సెప్టెంబర్ 5 నుంచి 2018 జూన్ 30 %- 14,298**
**అకార్డ్, అమేజ్, బ్రియో, బీఆర్-వీ, సిటీ, సివిక్, జాజ్, డబ్ల్యూఆర్-వీ %-% విడి భాగాల మార్పు - 2,204.**

# 50-ఎంపీ రేర్ కెమెరాతో గ్లోబల్ మార్కెట్లలో పోకో సీ75 ఆవిష్కరణ ఇవీ స్పెషిఫికేషన్స్



షియోమీ అనుబంధ సంస్థ పోకో తన పోకో సీ75 ఫోన్‌ను గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరించింది. గత ఆగస్టులో ఆవిష్కరించిన రెడ్‌మీ 14 సీ ఫోన్‌ను రీబ్రాండ్ చేసి పోకో సీ75 ఫోన్ ఆవిష్కరించారని తెలుస్తున్నది. పోకో సీ75 ఫోన్ మీడియాటెక్ హెలియో జీ8 అల్ట్రా చిప్ సెట్ తో పని చేస్తుంది. 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ కలిగి ఉంటుంది. 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరా, 18 వాట్ల చార్జింగ్ మద్దతుతో 5,160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో పని చేస్తుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ షియోమీ హైపర్ ఓఎస్ స్కిన్ వర్షన్ మీద పని చేస్తుంది. పోకో సీ75 ఫోన్ 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.9,170 (109 డాలర్లు), 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.10,900 (129 డాలర్లు) పలుకుతుంది. పోకో సీ 75 ఫోన్ బ్లాక్, గోల్డ్, గ్రీన్ రంగుల్లో లభిస్తుంది. 6.88 అంగుళాల హెచ్డీం (720%ఇ% 1640 పిక్సెల్స్) ఎల్సీడీ స్క్రీన్ విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 600 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, మీడియాటెక్ హెలియో జీ81 అల్ట్రా ప్రాసెసర్‌తో పని చేస్తుంది. పోకో సీ75 ఫోన్ 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరా, అన్ స్పెసిఫైడ్ యాగ్జిలరీ లెన్స్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 13-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా ఉంటాయి. 4జీ ఎల్టీఈ, డ్యుయల్ బాండ్ వై-ఫై, బ్లూటూత్ 5.4, జీపీఎస్, ఎన్ఎఫ్‌సీ, 3.5 ఎంఎం హెడ్ ఫోన్ జాక్, యూఎస్బీ టైప్ %-% సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. అంబియెంట్ లైట్ సెన్సర్, యాక్సెలరో మీటర్, ఈ-కంపాస్, వర్చువల్ ప్రాగ్జిమిటీ సెన్సర్ ఉంటాయి. 18వాట్ల చార్జింగ్ మద్దతుతో 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది.

# ఐసీఐసీఐ బ్యాంకు నికర లాభంలో 18 శాతం వృద్ధి




ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ద్వితీయ త్రైమాసికంలో రూ.12,948 కోట్ల కన్సాలిడేటెడ్ లాభం గడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 18.8 శాతం వృద్ధిరేటు సాధించింది. స్టాండలోన్ పద్ధతిలో బ్యాంకు లాభం రూ.10,261 కోట్ల (2023-24) నుంచి రూ.11,746 కోట్లకు చేరుకున్నది. గత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికంతో పోలిస్తే బ్యాంకు పూర్తి ఆదాయం రూ.40,697 కోట్ల నుంచి రూ.17,714 కోట్లకు పెంచుకున్నది. కీలక నికర వడ్డీ ఆదాయం 9.5 శాతం పుంజుకుని రూ.20,048 కోట్లకు చేరుకున్నది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) సెప్టెంబర్ త్రైమాసికంలో వడ్డీ ఆదాయం రూ.34,920 కోట్ల నుంచి రూ.40,537 కోట్లకు పెరిగింది. స్థూల మొండి బకాయిలు 2.48 శాతంగా ఉంటే నికర మొండి బకాయిలు 0.42 శాతానికి దిగి వచ్చాయి.

# కార్లపై పండుగ డిస్కౌంట్ 3 లక్షల వరకు రాయితీ ఇస్తున్న సంస్థలు



పండుగ సీజన్‌పై గంపెడు ఆశలు పెట్టుకున్న ఆటోమొబైల్ సంస్థలకు నిరాశే ఎదురైంది. దసరా నుంచి దీపావళి పండుగ సీజన్‌లో ఈసారి అమ్మకాలు భారీ స్థాయిలో ఉంటాయని ఆశించిన సంస్థలకు కొనుగోలుదారులు పెద్ద షాకిచ్చారు. దీంతో తమ వద్దవున్న స్టాక్స్‌ను వదిలించుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు ఏకంగా భారీ స్థాయిలో రాయితీలు ప్రకటించాయి. ప్రతియేటా పండుగ సీజన్‌లో అమ్మకాలు రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్న సంస్థలు.. ఈసారి మాత్రం సింగిల్ డిజిట్‌కు పరిమితం కావడంతో కస్టమర్లను ఆకట్టుకోవడానికి రూ.3 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించాయి. వీటిలో దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాలతోపాటు పలు విదేశీ సంస్థలు కూడా ఉన్నాయి. వీటి వివరాలు..

**టాటా నెక్సాన్**

దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన నెక్సాన్‌పై కూడా టాటా మోటర్స్ లక్ష రూపాయల వరకు రాయితీని ఇస్తున్నది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ, ఈవీ రకాల్లో లభించనున్న ఈ మాడల్‌పై రూ.16 వేల నుంచి రూ.లక్ష రూపాయల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు మై23 మాడల్‌పై అదనంగా రూ.15 వేల డిస్కౌంట్ ఇస్తున్నది.

**నిస్సాన్ మ్యాగ్నైట్**

నిస్సాన్ మ్యాగ్నైట్‌పై రూ.1.25 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. అమ్ముడిపోని ఇన్వెంటరీలను క్లీయర్ చేసుకోవడంలో భాగంగా ఈ ఎస్‌యూవీపై భారీగా రాయితీని కల్పిస్తున్నది సంస్థ. ప్రస్తుతం ఈ కారు రూ.6 లక్షల నుంచి రూ.10.66 లక్షల లోపు లభించనున్నది.

**మారుతి గ్రాండ్ విటారా**

కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకీ మధ్యస్థాయి ఎస్‌యూవీ హైబ్రిడ్ మాడల్ గ్రాండ్ విటారాను రూ.1.28 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది.

**కియా సెల్టోస్**

కొరియాకు చెందిన ఆటోమొబైల్ సంస్థ కియా..తన ఎస్‌యూవీ మాడల్ సెల్టోస్‌పై రూ.1.3 లక్షల వరకు రాయితీని ఇస్తున్నది. దీంట్లో నగదు రాయితీతోపాటు ఎక్స్ఛేంజ్ బోనస్, విడిభాగాలపై ప్యాకేజీ కల్పిస్తున్నది. ఈ కారు రూ.10.90 -20.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

**సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్**

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్‌పై రూ.1.5 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది సదరు కంపెనీ. మాన్యువల్, ఆటోమేషన్ ట్రాన్స్‌మిషన్‌లో ఈ వాహనం లభిస్తున్నది.

**టాటా సఫారి**

టాటా మోటర్ తన మాడల్ సఫారిపై రూ.50 వేల నుంచి రూ.1.4 లక్షల వరకు డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది. ఈ ఎస్‌యూవీ మాడల్ రూ.15.49-27.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

**ఎంజీ హెక్టార్**

హెక్టార్ మాడల్‌తో దేశీయ మార్కెట్లోకి అడుగుపెట్టిన ఎంజీ మోటర్..కస్టమర్లను ఆకట్టుకోవడానికి భారీ స్థాయిలో రాయితీ ఇస్తున్నది. అన్ని రకాల మాడళ్లపై రూ.2 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు గ్లోస్టర్ ఎస్‌యూవీపై రూ.6 లక్షల ధరను తగ్గించింది. దీంతో ధర రూ.38.80 లక్షల నుంచి రూ.43.16 లక్షలకు దిగొచ్చింది.

**మారుతి జిమ్నీ**

కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి జిమ్నీ మాడల్‌పై రూ.2.5 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించింది మారుతి సుజుకీ. ప్రస్తుతం ఈ కారు రూ.12.74 లక్షల నుంచి రూ.14.79 లక్షల మధ్యలో లభిస్తున్నది.

**మహీంద్రా ఎక్స్‌యూవీ 400**

మహీంద్రా తన తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఎక్స్‌యూవీ 400ని రూ.3 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. 7.2 కిలోవాట్ల చార్జర్ కలిగిన మాడల్‌పై అత్యధికంగా రాయితీని ఇస్తున్నది.

# వ్యాపారం చేయాలనే ఆలోచనలో ఉన్నారా ఈ ఐడియా మీ జీవితాన్ని మార్చేస్తుంది



ప్రస్తుతం వ్యాపారం చేయాలనుకుంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. పెద్ద పెద్ద చదువులు చదివిన వారు కూడా ఉద్యోగం కంటే వ్యాపారానికే పెద్ద పీట వేస్తున్నారు. తాము నాలుగు రూపాయలు సంపాదించడంతో పాటు మరో నలుగురికి ఉపాధి కల్పించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇందుకోసం రకరకాల మార్గాలను ఎంచుకొని ముందుకు సాగుతున్నారు. నష్టాలు లేని, పెట్టుబడి తక్కువగా ఉండే వ్యాపారాలను మొదలు పెడుతున్నారు. అలాంటి ఒక మంచి బిజినెస్ ఐడియా గురించి ఈరోజు తెలుసుకుందాం. ప్రస్తుతం ముత్యాల సాగుకు మంచి డిమాండ్ ఉంది. మార్కెట్లో పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా ముత్యాల తయారీ ఉండడం లేదు. అందుకే ఈ వ్యాపారాన్ని ప్రారంభించడం ద్వార కళ్లు చెదిరే లాభాలు ఆర్జించవచ్చు. ఇంతకీ ముత్యాలను ఎలా తయారు చేస్తారు.? ఈ వ్యాపారం ప్రారంభించేందుకు ఎంత పెట్టుబడి అవసరపడుతుంది.? లాభాలు ఎలా ఉంటాయి లాంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. ముత్యాలను సాగుకు అక్టోబర్ డిసెంబర్ సరైన సమయంగా చెబుతుంటారు. ఈ సాగును ప్రారంభించాలంటే 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో నీటి కొలను నిర్మించుకోవాల్సి ఉంటుంది. అనంతరం ఆయిస్టలరను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఒక్కో ఆయిస్టర్ నుంచి ఒక ముత్యతం లభిస్తుంది. ఆయిస్టర్ల ధర విషయానికొస్తే రూ. 15 నుంచి రూ. 25 వరు ఉంటుంది. ఉదాహరణకు మీరు ఒక వంద ఆయిస్టర్లతో వ్యాపారం ప్రారంభించారనుకుంటే రూ. 20 వేల పెట్టుబడి అవసరపడుతుంది. ఆయిస్టర్ నుంచి ముత్తం తయారవ్వడానికి 15 నుంచి 20 నెలలు పడుతుంది. మార్కెట్లో ఒక్కో ముత్యం ధర నాణ్యత బట్టి రూ. 300 నుంచి రూ. 1500 వరకు ఉంటుంది. ఇక మరింత నాణ్యమైన ముత్రాలకు అంతర్జాతీయ మార్కెట్లో ఏకంగా రూ. 10 వేల వరకు కూడా ఉన్నాయి. సరాసరి ఒక్కో ముత్యం రూ. 1000 చొప్పున అమ్ముడుపోయినా రూ. లక్షల్లో డబ్బులు సంపాదించొచ్చు. ముత్యాల సాగుకు ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఆధ్వర్యంలో సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ ఆక్వాకల్చర్ శిక్షణ ఇస్తుంది.

# నవంబర్ 1 నుంచి టెలికాం రంగంలో భారీ మార్పు ఇకపై మీకు నో టెన్షన్

















మెసేజ్ ట్రాకింగ్‌ను అమలు చేయాలని ఇటీవల టెలికాం కంపెనీలను ఆదేశించింది. ఇందుకోసం టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా నవంబర్ 1వ తేదీని నిర్ణయించింది. కొత్త టెలికాం నిబంధనలు వారం తర్వాత అమల్లోకి రానున్నాయి. ఇటీవల టెలికాం నిబంధనలను మార్చింది. ఫేక్, స్పామ్ కాల్స్ నిరోధించడానికి ట్రాయ్ ప్రధానంగా నిబంధనలను తీసుకువచ్చింది. ట్రాయ్ చేసిన కొత్త మార్పులు నవంబర్ 1 నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వస్తాయి. అందుకే మీరు జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా, బీఎస్ఎన్ఎల్ వంటి ఏదైనా ఆపరేటర్‌కు కస్టమర్ అయితే అది మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇటీవల టెలికాం నిబంధనలను మార్చింది. ఫేక్, స్పామ్ కాల్స్ నిరోధించడానికి ట్రాయ్ ప్రధానంగా నిబంధనలను తీసుకువచ్చింది. ట్రాయ్ చేసిన కొత్త మార్పులు నవంబర్ 1 నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వస్తాయి. అందుకే మీరు జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా, బీఎస్ఎన్ఎల్ వంటి ఏదైనా ఆపరేటర్‌కు కస్టమర్ అయితే అది మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మెసేజ్ ట్రాకింగ్‌ను అమలు చేయాలని ఇటీవల ట్రాయ్ టెలికాం కంపెనీలను ఆదేశించింది. ఇందుకోసం టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా నవంబర్ 1వ తేదీని నిర్ణయించింది. కొత్త టెలికాం నిబంధనలు అమల్లోకి రానున్నాయి. మెసేజ్ ట్రాకింగ్‌ను అమలు చేయాలని ఇటీవల ట్రాయ్ టెలికాం కంపెనీలను ఆదేశించింది. ఇందుకోసం టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా నవంబర్ 1వ తేదీని నిర్ణయించింది. కొత్త టెలికాం నిబంధనలు అమల్లోకి రానున్నాయి. మెసేజ్ డిటెక్షన్ అంటే.. మొబైల్ ఫోన్‌ల నుండి వచ్చే అన్ని ఫేక్ కాల్స్, మెసేజ్‌లను ఆపడానికి పనిచేసే సిస్టమ్ ఇది. నవంబర్ 1, 2024 నుండి మీ ఫోన్‌కి నకిలీ, స్పామ్ కాల్‌ల పర్యవేక్షణ పెరుగుతుంది. ఈ కొత్త %ు=ూా×% నియమం నకిలీ కాల్‌లను గుర్తించడం, ట్రాక్ చేయడం సులభం చేస్తుంది. మెసేజ్ డిటెక్షన్ అంటే.. మొబైల్ ఫోన్‌ల నుండి వచ్చే అన్ని ఫేక్ కాల్స్, మెసేజ్‌లను ఆపడానికి పనిచేసే సిస్టమ్ ఇది. నవంబర్ 1, 2024 నుండి మీ ఫోన్‌కి నకిలీ, స్పామ్ కాల్‌ల పర్యవేక్షణ పెరుగుతుంది. ఈ కొత్త %ు=ూా×% నియమం నకిలీ కాల్‌లను గుర్తించడం, ట్రాక్ చేయడం సులభం చేస్తుంది. ఆగస్టు నెలలో అన్ని టెలికాం ఆపరేటర్లకు ట్రాయ్ నోటీసులు జారీ చేసింది. టెలిమార్కెటింగ్ లేదా ఏదైనా ప్రమోషన్‌కు సంబంధించిన బ్యాంకులు, ఇ-కామర్స్, ఆర్థిక సంస్థల నుండి వచ్చే అన్ని సందేశాలను బ్లాక్ చేయాలని %ు=ూా×% తెలిపింది.ఆగస్టు నెలలో అన్ని టెలికాం ఆపరేటర్లకు ట్రాయ్ నోటీసులు జారీ చేసింది. టెలిమార్కెటింగ్ లేదా ఏదైనా ప్రమోషన్‌కు సంబంధించిన బ్యాంకులు, ఇ-కామర్స్, ఆర్థిక సంస్థల నుండి వచ్చే అన్ని సందేశాలను బ్లాక్ చేయాలని %ు=ూా×% తెలిపింది. టెలిమార్కెటింగ్ సందేశాలు, కాల్‌లను నిరోధించాలని ట్రాయ్ తన మార్గదర్శకాల్లో పేర్కొంది. ఈ సిస్టమ్ ద్వారా వినియోగదారులకు ఇబ్బందులు తొలగనున్నాయి. అయితే, కొత్త నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత ఇది కొందరికి సమస్యగా మారుతుంది.టెలిమార్కెటింగ్ సందేశాలు, కాల్‌లను నిరోధించాలని ట్రాయ్ తన మార్గదర్శకాల్లో పేర్కొంది. ఈ సిస్టమ్ ద్వారా వినియోగదారులకు ఇబ్బందులు తొలగనున్నాయి. అయితే, కొత్త నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత ఇది కొందరికి సమస్యగా మారుతుంది. సమస్య ఏమిటంటే అవసరమైన బ్యాంకింగ్ సందేశాలు, ఓటీపీలను స్వీకరించడంలో ఇది ఆలస్యం కావచ్చు. అటువంటి పరిస్థితిలో ఆన్‌లైన్ చెల్లింపులు బ్లాక్ కావచ్చు. భారతదేశంలో ప్రతిరోజూ దాదాపు 1.5 నుండి 1.7 బిలియన్ల వాణిజ్య సందేశాలు వస్తున్నాయి. సమస్య ఏమిటంటే అవసరమైన బ్యాంకింగ్ సందేశాలు, ఓటీపీలను స్వీకరించడంలో ఇది ఆలస్యం కావచ్చు. అటువంటి పరిస్థితిలో ఆన్‌లైన్ చెల్లింపులు బ్లాక్ కావచ్చు. భారతదేశంలో ప్రతిరోజూ దాదాపు 1.5 నుండి 1.7 బిలియన్ల వాణిజ్య సందేశాలు వస్తున్నాయి.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com